## టెండరు-సహిత-వేలం నియమ నిబంధనలు.

1. ఒక్కొక్క వ్యవసాయ భూమికి విడివిడిగా టెండరు షెడ్యూలు నందు నిర్ణయించిన ఇ.ఎం.డి. ధరావత్తు మొత్తముగా తి.తి.దే. నకు చెల్లించాలి. ఈ మొత్తమును ఏదేని జాతీయబ్యాంకు నుంచి కార్యనిర్వహణాధికారి, తి.తి.దే., తిరుపతి వారి పేరున తిరుపతిలో చెల్లుబాటు అయ్యే విధంగా డి.డి. ల రూపంలో చెల్లించాలి. ఈ డి.డి. లను తప్పక టెండరు దరఖాస్తుతో జతపరిచి/కలిపి టెండరు దాఖలు చేయవలెను డిడిలను జతపరచకుండా సమర్పించిన/దాఖలు చేసిన దరఖాస్తులు తిరస్కరించబడును .
2. టెండరు షెడ్యూలునందు కనబరచిన గ్రామములలోని సదరు సర్వే నంబరుల లోని వ్యవసాయ భూములకై దాఖలైన టెండర్లలో పేర్కొన్నట్టి (దేనికి దానికి విడివిడిగా) అధిక మొత్తాన్ని వేలంపాట కనీస మొత్తముగా తీసుకొని ఆ సదరు వ్యవసాయ భూమి కౌలుకై టెండరు దాఖలు చేసిన టెండరు దారుల మధ్య వేలంపాటను కొనసాగించడం జరుగుతుంది.
3. హెచ్చు పాటదారుడు పాట ముగిసిన వెంటనే సంవత్సరపు లీజు ధరలో మొత్తాన్ని కార్యనిర్వహణాధికారి, తిరుమల తిరుపతి దేవస్థానము వారి పై తిరుపతిలో చెల్లుబాటు అయ్యేవిధంగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలసి ఉంటుంది.
4. హెచ్చు పాట దారుడు తిరుమల తిరుపతి దేవస్థానముల నుండి ఉత్తర్వులు పొందిన పిదప సదరు వ్యవసాయ భూమి లో వ్యవసాయ పంటలు పండించు కొనుట కొరకు మాత్రమే లీజు అనుమతించబడుతుంది. మంజూరు ఉత్తర్వులు అందిన ఏడు (07) రోజులలోపుగా లీజు/కౌలుకు అనుమతించబడిన వ్యవసాయ భూమిని కౌలుదారుడు తిరుమల తిరుపతి దేవస్థానములకు చెల్లించవలసిన అడ్వాన్సులను చెల్లించి స్వాధీనము చేసుకోవలెను.
5. కౌలు మొత్తమును చెల్లించని యెడల , ఇ.ఎం.డి. కొరకై లీజు దారుడు చెల్లించిన మొత్తమును శాశ్వతముగా కోల్పోవలసి ఉంటుంది.
6. లీజు కాలము కేవలం ఒక్క సంవత్సరము మాత్రమే (డిసెంబర్ 2025 నుండి నవంబర్ 2028 వరకు) మరియు అధికారులు లీజు దారుని నిర్వహణపై తృప్తి చెందిన తదుపరి లీజు కాలము 2వ సంవత్సరము మరియు 3వ సంవత్సరమునకు పొడిగించే అవకాశము కలదు. తదుపరి టెండర్ సహితా వేలం పాట నిర్వహించబడును.
7. సంవత్సర లీజు మొత్తమును అనుమతించిన లీజు సంవత్సరము మొదలైన మొదటి వారము రోజుల లోపుగానే తితిదేనకు చెల్లించవలెను. అట్లుకాని యెడల, లీజు రద్దుపరచబడుతుంది. అంతేగాకుండా, లీజు దారుడు

తితిదేనకు చెల్లించవలసిన కౌలు/ లీజు బకాయి పైన సాలీనా 24 శాతం వడ్డీని బకాయి తితిదేనకు చెల్లించ వలసియుంటుంది.

8. సదరు వ్యవసాయ భూమికై కౌలు/లీజుదారు విద్యుత్తు, నీరు, తదితరాలకు సంబంధించిన పన్నులు/రుసుము సంబంధిత ప్రభుత్వ శాఖలకు వారివారి డిమాండ్ ననుసరించి కౌలు/లీజు దారుడే చెల్లించవలెను.

9. తితిదే కార్యవ్యవహారముల ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వులందు కనబరిచిన వ్యక్తికి మాత్రమే లీజు/కౌలు వర్తించును. ఎట్టి పరిస్థితులలోనూ/ఏ కారణాల దృష్ట్యా కూడాను దానిని ఇతరులకు బదిలీ చేయడం, సబ్-లీజుకు ఇవ్వడం వంటివి చేయడానికి కౌలు/లీజు దారునకు అధికారములు లేవు. అటువంటి కార్యములు నెరపిననూ చెల్లనేరవు.

10. ఒకవేళ కౌలు/లీజు దారుడు ఏదైనా భాగస్వామ్య సంస్థ /కంపెనీ అయిన, అట్టి లీజు దారులు, వారి భాగస్వామ్యమునకు ఋజువుగా భాగస్వామ్య ఒప్పంద పత్రం లేదా ధృవ పత్రం లేదా రిజిస్టరు చేయబడిన పత్రములు టెండరు దాఖలు చేసే సమయములోనే టెండరుతో పాటుగా సమర్పించవలసి ఉంటుంది.

11. లీజు /కౌలు నియమ నిబంధనలను కౌలు/లీజు దారుడు పాటించక పోయినా/వ్యతిరేకించినా లీజు ఒప్పందము రద్దు చేయబడును మరియు లీజు దారుడు తితిదేనకు చెల్లించిన ఇ.ఎ ం.డి.ధరావత్తు మొత్తమును ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి ఇవ్వబడదు.

12. తి.తి.దే. వారు నిర్ణయించిన ప్రకారం (ఇ.ఎం.డి. కొరకు తి.తి.దే. నిర్దేశించిన ప్రకారం) డిడిలను జతపరచకుండా సమర్పించిన/దాఖలు చేసిన దరఖాస్తులు తిరస్కరించబడును .

13. కౌలు దారు కౌలు కాలములో ఎట్టి పరిస్థితులలోనూ కౌలుపై జారీచేసిన తిరుమల తిరుపతి దేవస్థానముల వ్యవసాయ భూమి లో వ్యవసాయము మాత్రమే చేయవలెను సదరు వ్యవసాయ భూమి యొక్క హద్దులను మార్చుట గాని, భూమిని త్రవ్వుట గాని, సదరు భూమిలోని మట్టిని రవాణా చేయుటకాని చేయరాదు. ఈ నిబంధనలు వ్యతిరేకించినా, అతిక్రమించినా ఎట్టువంటి నోటీసు జారీచేయకనే తదుపరి కౌలును రద్దుపరుస్తూ సదరు కౌలు దారు చేల్లి0 చిన (ఇ.యమ్.డి)ను తి.తి.దే ఖాతాకు జమచేయడం జరుగుతుంది.

ఎస్టేట్ ఆఫీసర్

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

Digitally signed by
SUVARNAMMA GONUGUNTLA
Date: 18-02-2026 11:38:39